నిందితుడి బైక్ స్వాధీనం

భీంపూర్, సెప్టెంబర్14: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన నారాయణ హత్య కేసులో నిందితులు వాడిన మోటార్ సైకిల్‌ను మహారాష్ట్ర పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర మాండ్వి పోలీసులు పిప్పల్‌కోటికి వచ్చి వినోద్ చేనులో దాచిపెట్టిన మోటార్‌సైకిల్‌ను స్టేషన్‌కు తరలించారు. ఈ కేసును మహారాష్ట్ర పోలీసులు చాలెంజింగ్‌గా తీసుకున్నందున లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా మహారాష్ట్ర పోలీసులకు భీంపూర్ పోలీసులు సహకరిస్తున్నారు.

రైతుల ఖాతాల్లో రుణ మాఫీ డబ్బులు వేయాలి

బోథ్, సెప్టెంబర్ 14 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రూ.2లక్షల రుణాలను వెంటనే వేయాలని బీఆర్ఎస్ నాయకులు, బోథ్ మాజీ ఎంపీపీ బీ.ముత్యంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంక్షలు లేకుండా రైతులందరి రూ.2 లక్షల రుణాలను వెంటనే అందించాలన్నారు. వానకాలం పంట సమయంలో రైతుభరోసా సహాయం అందించకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యాసంగి పంట సీజన్ త్వరలో మొదలవుతున్నందున వెంటనే ఎకరానికి రూ.15 వేలు అందించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ఎదులాపురం, సెప్టెంబర్ 14 : ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన మంజుల గట్టయ్య కుమారుడు మంజుల వెంకటస్వామి శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న కాలనీకి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డ్ కౌన్సిలర్ సలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ ఉన్నారు.

ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 14 : కర్కగూడెం మండలం రఘునాథ పాలెం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై విచారణపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్ సింగ్ డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్‌పై విచారణకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కే రవి,కుమార స్వామి, శిరీషతో సహా 12 మంది బృందాన్ని మణుగూరులో అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుమన్నారు. విచారణ అంటేనే భయపడుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇది బూటకపు ఎన్‌కౌంటర్‌కు పాల్పడిందని అర్థమవుతుందన్నారు. ఎన్ని కల్లో ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నందన్నారు

ఎస్సీ వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్14: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీని రద్దు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ మండల ప్రధానకార్యదర్శి వాగ్మారే కామ్‌రాజ్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు పరత్ వాగ్ సందీప్, దళిత సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, సత్యానంద్, అతిష్‌కుమార్, పరత్‌వాగ్ దత్తా, కాళే శివాజీ, సునీల్, దయానంద్, సోమోరే గౌత్తం, లక్ష్మణ్, ఉత్తమ్, ప్రతాప్ వాగ్మారే, శివాజీ పవార్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం

భీంపూర్, సెప్టెంబర్ 14 : పీఆర్టీయూ మండల కమిటీని శనివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గంపల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి సహా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా నాయకులు సన్మానించారు.

గణేశ్ శోభాయాత్రకు ఆహ్వానం

ఐటీడీఏ పీవోకు ఆహ్వానపత్రం ఇస్తున్న నాయకులు

ఉట్నూర్, సెప్టెంబర్ 14 : ఈ నెల 16న నిర్వహించే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు రావాలని ఉట్నూర్ హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ప్రముఖులైన స్థానిక ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్, డీఎస్పీ నగేందర్ గౌడ్, తహసీల్దార్ ప్రవీణ్‌కు శనివారం ఆహ్వానపత్రాలు అందించారు. 16న నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొండేరి రమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు గైక్వాడ్ సురేశ్

ఇచ్చోడ, సెప్టెంబర్ 14 : తల్లిదండ్రులు కోల్పోయి అనాథలైన సిరికొండ మండలకేంద్రానికి చెందిన మేఘన, రిష్వంత్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గైక్వాడ్ సురేశ్ కోరారు. శనివారం సిరికొండ మండలకేంద్రంలోని వారి ఇంటికి వెళ్లి అనాథ పిల్లలను పరామర్శించారు. పారిశుధ్య కార్మికుడైన దాసరి శ్రీను-రజిత దంపతులు ఇద్దరు రెండు నెలల వ్యవధిలో అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్, మధుకర్, సుంకే అనిల్, కుల పెద్దల కోలపురి గుర్తుమూర్తి, ఒరగంటి శ్రీను పాల్గొన్నారు.

గాదిగూడ ఎస్ఐకి సన్మానం

ఎస్ఐని సన్మానిస్తున్న నాయకులు

నార్నూర్, సెప్టెంబర్ 14 : గాదిగూడ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మహేశ్‌ను శనివారం ఆదివాసీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఆదివాసీల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సంతోష్, ప్రభాకర్, శంకర్, గంగారాం, మెస్రం సంతోష్, విజయ్, తిరుపతి, దిగంబర్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏను విడుదల చేయాలి

సభ్యత్వ నమోదు చేస్తున్న టీయూటీఎఫ్ నాయకులు

ఇచ్చోడ, సెప్టెంబర్ 14 : పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) ఆదిలాబాద్ ప్రధాన కార్యదర్శి ఎం.జలంధర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బోరిగావ్ జడ్పీహెచ్ఎస్, ఇచ్చోడ జడ్పీహెచ్ఎస్, గేర్జం ఎంపీయూపీఎస్ గేర్జం, కోకస్మన్నూర్ జడ్పీహెచ్ఎస్, జల్దా ఎంపీపీఎస్, మల్యాల ఎంపీపీఎస్, నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్, నవేగాం ఎంపీయూపీఎస్, గోండి ఎంపీపీఎస్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ సభ్యులు భూమయ్య, ప్రపూల్ చందర్ రెడ్డి, చంద్ర కిరణ్ రెడ్డి, అశోక్, రమణారెడ్డి, లచ్చారెడ్డి పాల్గొన్నారు.

3 ఉద్యోగాలు సాధించడంపై అభినందన

ఉదయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణులు

ఉట్నూర్, సెప్టెంబర్ 14 : మూడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నాయీబ్రాహ్మణ యువకుడు రాచకొండ ఉదయ్‌కుమార్‌ను ఆ సంఘం కులస్తులు శాలువాతో సన్మానించారు. శనివారం ఉదయ్‌కుమార్ నివాసంలో డివిజన్ అధ్యక్షుడు గర్షకుర్తి వెంకటేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. నాయీబ్రాహ్మణ కులంలో పుట్టి సరస్వతీ పుత్రుడిగా ఎదిగి మూడు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ తల్లిదండ్రులు గంగాధర్, లక్ష్మీ, నాయీబ్రాహ్మణ కులస్తులు, కుటుంబసభ్యులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు, నాయకులు

బజార్‌హత్నూర్, సెప్టెంబర్14 : అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తోందని మాజీ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బదిలిపై వెళ్తున్న ఉపాధ్యాయులు రాజశేఖర్,విద్యాసాగర్,కుందన,హేమలత తదితర ఉపాధ్యాయులను విద్యార్థులు,గ్రామస్తులు శాలువతో సత్కారించి సన్మానించారు.ఈసందర్భంగా వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి స్థానచలనం తప్పని సరి అని గుర్తుచేశారు.అంకితభావంతో పనిచేస్తే తప్పకుండా ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈకార్యాక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జాంసింగ్,మాజీ ఎంపీటీసీలు గజానంద్,మరళిధర్,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి ఒకరి ఆత్మహత్య

గుడిహత్నూర్,సెప్టెంబరు14:గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన ఒర్సు రాజు (36)శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య,ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉంది. కూలీ పని చేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతికి గల కారణాలు తెలియలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

వైద్యశిబిరం

నార్నూర్, సెప్టెంబర్14: మండలంలోని జీపీ గుండాల, తండా, గోండు గూడా, చితరు గూడా గ్రామాలలో వైద్యసిబ్బంది శనివారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్‌దాస్ ఇంటింటా సర్వే చేసి మందులు అందజేశారు.

నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- పోలీస్ అధికారులతో సమీక్ష

డీఎస్పీ, సీఐ, ఎస్ఐతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్, సెప్టెంబర్14 : ఉట్నూర్ డివిజన్‌తో పాటు అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో పోలీస్‌శాఖ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించేందుకు బందో బస్తు నిర్వహించాలని, మిగతాశాఖలు సంయుక్తంగా భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ముందస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చెరువుల వద్ద హైమస్ట్ లైట్లు, క్రేన్‌లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ గౌడ్, సీఐ మొగిళి, ఎస్ఐ మనోహర్, విద్యుత్‌శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 14: వినాయక చవితి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని లక్కారం గ్రామంలోని హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక మండలిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు.

మున్సిపాలిటీ తరపున అన్ని ఏర్పాట్లు చేశాం - మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్

ఎదులాపురం, సెప్టెంబర్ 14 : వినాయక నిమజ్జనోత్సవానికి మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇది వరకే పీస్ కమిటీల సమావేశంలో వచ్చిన ఫిర్యాదులు, అనుభావాలతోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చుతూ మార్గాలను సరి చేస్తున్నారు. ఇప్పటికే వినాయక శోభాయాత్రలో చెట్ల కొమ్మలు అడ్డు వస్తున్నాయని తెలుసుకున్న అధికారులు వాటిని కూడా తొలగిస్తున్నారు. కలెక్టర్, ఎస్పీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సూచనలు అందిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో 9, 11వ రోజు అధికంగా వినాయక నిమజ్జనోత్సవాలు జరుగుతాయని, దానికి అనుగుణంగా ఎక్కడ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వినాయక శోభాయాత్ర రూట్ మ్యాప్ ఆధారంగా రోడ్లపై ఏర్పడిన గుంతలతో పాటు అంతర్గతంగా ఉన్న గుంతలను పూడ్చుతున్నామన్నారు బీటీ రోడ్లపై ప్యాచ్ వర్క్‌లు చేస్తున్నట్లు వివరించారు. గ్రావెల్ వేయడం లేదని వస్తున్న విమర్శల నేపథ్యంలో గ్రావెల్ వేసే సమయంలో జీయో ట్యాగ్ ద్వారా ఫొటోలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పెన్‌గంగ, చందా(టీ) చెరువుల వద్ద అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెన్‌గంగ వద్ద క్రేన్లను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లకు తావు లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు.

నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

భైంసా, సెప్టెంబర్, 14 : ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవాన్ని నిర్వహించుకోవాలని ఏఎస్పీ అవినాశ్ కుమార్ అన్నారు. శనివారం ముథోల్‌లో జరిగిన గణేశ్ నిమజ్జనోత్సవంలో పరిమితికి మించి డీజే బాక్సులు పెట్టిన వాహనాలను, లేజర్ లైట్‌లను సీజ్ చేశామని, మహారాష్ట్రకు చెందిన డీజే బాక్సులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

డీజేలకు అనుమతి లేదు

సారంగాపూర్, సెప్టెంబర్ 14 : మండలంలోని అన్ని గణేశ్ మండపాల నిర్వాహకులకు నిమజ్జనం రోజున డీజేలకు పోలీసుల అనుమతి లేదని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. రెండు బాక్సులు పెట్టుకొని పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, మహారాష్ట్ర, నాందేడ్ నుంచి తెప్పించిన పెద్ద డీజేలను ఎవరైనా పెట్టి న్యూసెన్స్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజేలతో వృద్ధులు, చిన్నపిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి డీజేలు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

కుంటాల, సెప్టెంబర్ 14 : ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని , భైంసా రూరల్ సీఐ నైలు, ఎస్ఐ భాస్కరాచారి సూచించారు. అంబకంటి గ్రామంలో వినాయక మండపాలను ఎస్ఐ కోరారు. గణేశ్ మండపంలో పూజలు చేసి అక్కడ జరుగుతున్న అన్నదానంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు.

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 13 : గణేశ్ నిమజ్జనంలో డీజేలు ఉపయోగించరాదని ఎస్ఐ సుమలత తెలిపారు. గణేశ్ మండపాల వద్ద కాని, గణేశ్ నిమజ్జన సమయంలో కాని డీజేలను ఉపయోగించడం ద్వారా వృద్ధులు, చిన్న పిల్లలకు ఇబ్బందులు కలుగుతాయని ఆమె పేర్కొన్నారు. పెద్ద పెద్ద డీజేలను ఉపయోగించేందుకు ఎలాంటి అనుమతి లేదని పేర్కొన్నారు. మహారాష్ట్ర, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి డీజేలను తెస్తున్నట్లు తెలిసిందని, డీజేలు తెచ్చుకోవడం చేయవద్దని తెలిపారు. గణేశ్ నిమజ్జనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.

నర్సాపూర్ (జి), సెప్టెంబర్, 14: జరగబోయే గణేశ్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలని నర్సాపూర్ (జీ) ఎస్ఐ హన్మాండ్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గణేశ్ మండలి కమిటీ సభ్యులతో, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అధిక శబ్దాన్ని ఇచ్చే డీజేలను వాడకుండా శాంతియుతంగా శోభాయాత్ర నిర్వహించాలని సూచించారు. ఇందులో బీజేపీ సీనియర్ నాయకులు ఎం. రాజేందర్, జిల్లా కార్యదర్శి బర్కుంట నరేందర్, దత్తురాం, నవీన్, గణేశ్ మండల కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

గణనాథులకు పూజలు

బోథ్, సెప్టెంబర్ 14 : బోథ్‌లోని లోకమాన్య గణేశ్ మండలి వద్ద బోథ్ సీఐ రమేశ్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఐ, ఎస్సై పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండలి సభ్యులు పాల్గొన్నారు.

బోథ్ లోకమాన్య గణేశ్ మండలి వద్ద పూజ చేస్తున్న సీఐ, ఎస్ఐ

కుంటాల : అంబకంటిలో భోజనం వడ్డిస్తున్న ఎస్ఐ భాస్కరాచారి

కోతులతో పంటలకు నష్టం

ధన్నూర్ రోడ్డుపై సంచరిస్తున్న కోతులు

బోథ్, సెప్టెంబర్ 14 : మండలంలో కౌఠ(బీ), ధన్నూర్(బీ), కుచులాపూర్, పొచ్చెర, బోథ్, కన్గుట్ట తదితర గ్రామాల పరిధిలో రైతులు సాగు చేస్తున్న పంటలకు కోతులు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. పత్తి కాయలను తింటున్నాయి. మొక్కలను పికివేస్తున్నాయి. సోయా పంటలో సైతం కాయలు తింటు నష్టం కలిగిస్తున్నాయి. అటవీ శాఖాధికారులు కల్పించుకొని కోతుల బెడద లేకుండా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

- నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి,
- రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలు ప్రారంభం

క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న డీఎస్పీ, మున్సిపల్ చైర్మన్

వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్,14: క్రీడలతోనే మానసికోల్లాసం, గుర్తింపు, ఉద్యోగాలు వస్తాయని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో శనివారం రాష్ట్ర స్థాయి 5 వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాటీలు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన బాలబాలికల క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడంతో నిర్మల్ లో క్రీడాపండుగ వాతావరణం కనిపించింది. జ్యోతిని వెలిగించిన ముఖ్య అతిథులు క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు భవిష్యత్‌లో గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. నిర్మల్ స్టేడియంలో ఏ పోటీలు నిర్వహించినా విజయవంతం అవుతాయన్నారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోంద్రు సుధాకర్, కార్యదర్శి గసింగంటి గంగాధర్, ఆర్గనైజర్ సెక్రటరీ జమున, ఎస్జీఎఫ్ సెక్రటరీ రవిందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శ్వేత, కోశాధికారి కృష్ణ, పీడీ భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, వివిధ జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ శిక్షణ తరగతులు ప్రారంభం

అవగాహన కల్పిస్తున్న జిల్లా బీసీ సంక్షేమఅధికారి కే రాజలింగు

ఎదులాపురం, సెప్టెంబర్14: కుల వృత్తులను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని అమలు చేస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజలింగు సూచించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని రామ్‌నగర్‌లో రజకులకు పీఎం విశ్వకర్మ పథకం ఆధునిక శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏడు రోజుల పాటు నిర్వహించే శిక్షణలో తొలి రోజు రజకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజలింగు మాట్లాడుతూ కుల వృత్తుల వారికి ఆర్థికంగా ఆదుకునేలా పీఎం విశ్వకర్మ యోజన ఉందని తెలిపారు. ఎలాంటి పుటీకత్తు లేకుండా రూ.లక్ష రుణంతో పాటు శిక్షణ, వృత్తి సంబంధించిన రూ.15వేల కిట్‌ను అందిస్తారన్నారు. రేషన్ కార్డులోని కుటుంబంలో ఒక్కరు మాత్రమే అర్హులని సూచించారు. మీ సేవ కేంద్రంలో దరఖాస్తులను ఉచితంగా చేస్తారన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యోజన జిల్లా మేనేజర్ రాజేందర్ జాదవ్, శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి శ్రీనివాస్, ట్రైనర్లు కార్తీక్, ప్రవీణ్, సాయి. రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

రాంనగర్‌లో నృత్యం చేస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం

పెన్‌గంగ నదిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు

వినాయకుడి నిమజ్జనం శుక్రవారం అర్ధరాత్రి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, యువతులు పాటలపై నృత్యం చేశారు. టపాసులు పెల్చి సంబరాలు జరుపుకున్నారు. జైనథ్ మండలంలోని పెన్‌గంగా వరకు శోభాయాత్రగా వెళ్లి నిమజ్జనం చేశారు.

- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, సెప్టెంబర్ 14

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

భైంసాటౌన్,సెప్టెంబర్14: మండలంలోని కుంబి గ్రామంలో రూ. 2లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో శనివారం గ్రావెల్‌రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు గజానంద్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకి కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 14 : నిర్మల్ పట్టణంలోని గాంధీ కూరగాయల మార్కెట్ వద్ద చేపడుతున్న సీసీ, కల్వర్టు అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డుపై వర్షం నీరు నిలవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. నాణ్యతతో వేగవంతంగా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్, కౌన్సిలర్ నరేందర్ తదితరులున్నారు.

మోడల్ స్కూల్ సిబ్బంది బదిలీ

బదిలీ ఉత్వర్యులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్

కుంటాల, సెప్టెంబర్, 14 : కుంటాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు బదిలీ అయినట్టు డైరెక్టర్ ఆఫ్ మోడల్ స్కూల్స్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. బెస్ట్ ప్రిన్సిపాల్‌గా రెండుసార్లు, బెస్ట్ టీచర్‌గా రెండు సార్లు ప్రభుత్వఅవార్డులు పొందిన శ్రీనివాస్ ప్రసాద్ నిజామాబాద్ జిల్లా బాల్క